

పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

| RNI APTEL 2013/54510 |

Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad


ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ | సంపుటి -14 | సంచిక - 308 | పేజీలు - 08 | వెల - 05/- | బుధవారం 04-11-2026

కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో

కూటమి హవా

- మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఘన విజయం
- వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో టీడీపీ చారిత్రక గెలుపు
- విశాఖ, విజయవాడ సహా 10కి పైగా కార్పొరేషన్లు ఎన్డీయే కైవసం
- ఇది ప్రజా విజయమన్న చంద్రబాబు, ఎన్నిక కాదు ఎంపిక అని ఆరోపించిన జగన్

-ఒక్క నందికొట్కూరు మున్సిపాలిటీకే పరిమితమైన వైసీపీ



ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి పురపాలక ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించింది. దాదాపు అన్ని పట్టణ స్థానిక సంస్థలను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేసింది. మంగళవారం రాత్రి వెలువడిన ఫలితాలు, ఓట్ల లెక్కింపు సరళిని బట్టి తెలుగుదేశం పార్టీ (టీడీపీ), దాని మిత్రపక్షాలైన జనసేన, బీజేపీ దాదాపు అన్ని చోట్లా విజయ దుందుభి మోగించాయి.

మంగళవారం ఉదయం 8 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా 138 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభమైంది. ఫలితాలు వెలువడుతున్న కొద్దీ ఎన్డీఏ కూటమి అభ్యర్థులు స్పష్టమైన



ఆధిక్యాన్ని ప్రదర్శించారు. రాష్ట్రంలోని 7 మున్సిపల్ కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కూటమి కైవసం చేసుకోగా, మరో 5 కార్పొరేషన్లలో ఆధిక్యంలో నిలిచింది. వైసీపీ కేవలం ఒక చోట మాత్రమే ఆధిక్యం కనబరిచింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు గాను సుమారు 90% స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. వైసీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. ఆదివారం (నవంబరు 1) నాడు 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు పోలింగ్ జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకారం, మొత్తం 62.16 శాతం పోలింగ్ నమోదైంది. 96,89,061 మంది ఓటర్లకు గాను 60,22,411 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

ప్రధాన నగరాల్లోనూ కూటమి విజయకేతనం

రాష్ట్రంలోనే అతిపెద్ద కార్పొరేషన్ అయిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) మేయర్‌గా టీడీపీకి చెందిన ముక్కా శ్రావణి ఎన్నికయ్యారు. పుణ్యక్షేత్రం తిరుపతి మేయర్‌గా టీడీపీ అభ్యర్థి ఎం. శ్రీనివాస్ ప్రసాద్, గుంటూరు మేయర్‌గా కే. లక్ష్మీ అపర్ణ విజయం సాధించారు. చిత్తూరు కార్పొరేషన్ మేయర్‌గా టీడీపీకి చెందిన కే. హేమలత గెలుపొందారు. మచిలీపట్నం మేయర్‌గా షేక్ అబ్దుల్లా అబిదా (టీడీపీ), కర్నూలు మేయర్‌గా విజయ ప్రత్యూష (టీడీపీ) ఎన్నికయ్యారు. పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు

మిగతా 2లో

హైదరాబాద్‌లో భారీ ఫేక్ కరెన్సీ రాకెట్..

- హైదరాబాద్ శివార్లలో భారీ నకిలీ కరెన్సీ ముఠా అరెస్ట్
- రూ.6.78 కోట్ల విలువైన రూ.500 నకిలీ నోట్లు స్వాధీనం
- నకిలీ నోట్లు ఇస్తామని పిలిచి పోలీసులమని చెప్పి దోపిడీ
- యూట్యూబ్ చూసి నకిలీ నోట్ల తయారీ నేర్చుకున్న నిందితులు
- నలుగురిని అరెస్ట్ చేసిన పోలీసులు, మరో ముగ్గురి కోసం గాలింపు

2



నగర శివార్లలో నకిలీ కరెన్సీ ముద్రించి, చలామణీ చేయడంతో పాటు దోపిడీలకు పాల్పడుతున్న ఓ భారీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. ఈ ఆపరేషన్‌లో నలుగురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి ఏకంగా రూ.6.78 కోట్ల విలువైన

కూటమి పాలనకు ప్రజల పట్టం..

ఇది అమూల్యమైన తీర్పు

మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనంపై పవన్ కల్యాణ్ హర్షం

ప్రభుత్వ పాలనకు ప్రజలు ఇచ్చిన తీర్పు ఇదని వెల్లడి

ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి వైపేనని స్పష్టీకరణ

జనసేనకు బలమైన మద్దతిచ్చిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే జోరు కొనసాగిస్తామని ధీమా



ఆంధ్రప్రదేశ్ పుర పాలక ఎన్నికల్లో కూటమి పక్షాలు సాధించిన అఖండ విజయంపై జనసేన పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపు తమ ప్రభుత్వ పాలనపై పట్టణ, నగర ప్రాంతాల ప్రజలు చూపిన విశ్వాసానికి, ఆమోదానికి నిదర్శనమని ఆయన అభివర్ణించారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ఒక ప్రకటనలో, ఈ ప్రజా తీర్పును ఎంతో అమూల్యమైనదిగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మౌలిక సదుపాయాల కల్పన, రాష్ట్రాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు విషయంలో అనుసరిస్తున్న విధానాలకు ప్రజల నుంచి బలమైన మద్దతు లభించిందని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని విశ్లేషించారు. ఈ సందర్భంగా ప్రత్యర్థి పార్టీపై పవన్ కల్యాణ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన తర్వాత ఆ పార్టీ ఈవీఎంలను నిందించిందని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు అదే

మిగతాది 2లో

ఏసీబీ వలలో మెప్మా ఏడీ..

- మెప్మా అదనపు డైరెక్టర్ యాదగిరి రావుపై ఏసీబీ కేసు నమోదు
- సోదాల్లో రూ. 4.75 కోట్ల విలువైన అక్రమాస్తులు గుర్తింపు
- ఉప్పల్‌లో ++3 భవనంతో పాటు పలుచోట్ల స్థలాలు, ఫ్లాట్లు కిలోల కొద్దీ బంగారం, వెండి, ఖరీదైన కార్లు స్వాధీనం
- హైదరాబాద్ సహా 10 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు

2



పురపాలక ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) అదనపు డైరెక్టర్ నల్లగుంట్ల యాదగిరి రావు అక్రమాస్తుల కేసులో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు, జరిపిన సోదాల్లో సుమారు రూ. 4.75 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. మంగళవారం హైదరాబాద్‌తో పాటు మొత్తం 10 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు ఏకకాలంలో దాడులు నిర్వహించాయి. యాదగిరి రావు నివాసం, కార్యాలయం, బంధువులు, బినామీలకు సంబంధించిన ఇళ్లలో ఈ సోదాలు జరిగాయి.

ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

2



- అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం
- ప్రతినిధుల సభలోని 435, సెనెట్‌లోని 35 స్థానాలకు ఓటింగ్
- అధ్యక్షుడు ట్రంప్ రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఎన్నికలు
- గెలిస్తే ట్రంప్ నిర్ణయాలను అడ్డుకుంటామంటున్న డెమోక్రాట్లు
- భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం

మురసు తుపాను ఎఫెక్ట్...

చిలకలూరిపేట హైవేపై వరద నీరు, విజయవాడలో ఎడతెరిపిలేని వాన

- మురసు తుపాను ప్రభావంతో పల్నాడు జిల్లాలో భారీ వర్షాలు
- చిలకలూరిపేటలో జాతీయ రహదారిపైకి చేరిన వరద నీరు
- విజయవాడలో 10 గంటలుగా కురుస్తున్న వర్షంతో లోతట్టు ప్రాంతాలు జలమయం



మురసు తుపాను ప్రభావంతో పల్నాడు, గుంటూరు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. మంగళవారం కురిసిన కుండపోత వర్షాలకు అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ముఖ్యంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట వద్ద చెన్నై--కోల్‌కతా జాతీయ రహదారిపైకి భారీగా వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.చిలకలూరిపేట పట్టణంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. జాతీయ రహదారిని వరద ముంచెత్తడంతో పాటు, పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. అయితే,

మిగతాది 2లో

ఆర్టీజీఎస్, టెక్నాలజీతో

తుపానుల గండం గట్టెక్కాం

- అర్నబ్, మురసు తుఫాన్లపై ఆర్టీజీఎస్‌లో సీఎం మీడియా సమావేశం
- ప్రాణ నష్టం నివారించి, ఆస్తి నష్టం తగ్గించగలిగామన్న చంద్రబాబు
- టెక్నాలజీ సాయంతో 90 శాతం కచ్చితత్వంతో అంచనాలు
- రికార్డు సమయంలో విద్యుత్ వ్యవస్థ పునరుద్ధరణ
- సహాయక చర్యల్లో సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారని కితాబు



రాష్ట్రంపై వరుసగా విరుచుకుపడిన అర్నబ్, మురసు తుపానులను సమర్థవంతంగా ఎదుర్కొన్నామని, టెక్నాలజీని వాడుకుంటూ పక్కా ప్రణాళికతో పనిచేయడం వల్లే ప్రాణనష్టాన్ని నివారించగలిగామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని కేంద్రం నుంచి ఆయన మీడియా సమావేశంలో ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) మాట్లాడారు.

మిగతాది 2లో

కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కూటమి హవా

పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు కార్పొరేషన్ మేయర్ స్థానాన్ని జనసేన అభ్యర్థి రెడ్డి అప్పలనాయుడు కైవసం చేసుకున్నారు. మరో 17 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల చైర్‌పర్సన్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. 8 మున్సిపాలిటీలలో చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు కూడా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీట్ల పంపకంలో భాగంగా 10 కార్పొరేషన్లలో టీడీపీ, రెండింట జనసేన, ఒకచోట బీజేపీ మేయర్ పదవులకు పోటీ చేశాయి.

ఈ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ కంచుకోట అయిన పులివెందులలో టీడీపీ చారిత్రక విజయం సాధించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో టీడీపీ అన్ని 32 వార్డులను గెలుచుకుని క్లీన్ స్వీప్ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు గాను సుమారు 90% స్థానాలను కూటమి పార్టీలు కైవసం చేసుకున్నాయి. టీడీపీ 50కి పైగా, జనసేన 15కి పైగా చోట్ల గెలుపొందాయి. వైఎస్సార్‌సీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే గెలిచి ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది.

ఫలితాలపై నేతల స్పందన

ఈ ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందిస్తూ, ఇది అభివృద్ధి, సంక్షేమ రాజకీయాలకు ప్రజలు ఇచ్చిన తీర్పు అని అన్నారు. 2024 ఎన్నికల తర్వాత కూడా వైసీపీ పాఠాలు నేర్చుకోలేదని విమర్శించారు. మరోవైపు, జగన్ స్పందిస్తూ, ఇది ఎన్నిక కాదని, అధికార బలంతో జరిగిన ఎంపిక అని ఆరోపించారు. పోలీసులు, ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరించాయని, పులివెందులలో రీపోల్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పందించారు. "ఈ తీర్పు సంబరాలకు కాదు, సేవ చేయడానికి ప్రజలు ఇచ్చిన ఆదేశం. గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదంగా మేము దీనిని వినయంగా స్వీకరిస్తున్నాము. విజయం సాధించిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులందరికీ అభినందనలు. మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి ధన్యవాదాలు. ఇక మా ఏకైక దృష్టి పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేయడమే. అహంకారానికి తావులేదు. ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా నిజమైన బాధ్యత, వారి ఆకాంక్షలను నెరవేర్చడానికి గతంలో కంటే కష్టపడి పనిచేస్తాం" అని ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

మరోవైపు, వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ ఫలితాలపై తీవ్ర ఆరోపణలు చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రతి దశలోనూ కూటమి రిగ్గింగ్‌కు పాల్పడిందని ఆయన ఆరోపించారు. కూటమి అక్రమాలకు పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘం కూడా సహకరించాయని విమర్శించారు.

కూటమి పాలనకు ప్రజల పట్టం.. ఇది అమూల్యమైన తీర్పు

పరాజయం పాలైన తర్వాత ఆ పార్టీ ఈవీఎంలను నిందించిందని గుర్తు చేశారు. అయితే, ఇప్పుడు బ్యాలెట్ పత్రాల ద్వారా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు అదే స్థాయిలో కూటమికి అఖండ విజయాన్ని కట్టబెట్టారని అన్నారు. "ఈవీఎం అయినా, బ్యాలెట్ అయినా ప్రజలు కూటమి పక్షానే ఉన్నారని ఈ ఫలితాలతో స్పష్టమైంది" అని ఆయన తన ప్రకటనలో తేల్చి చెప్పారు. ప్రజా తీర్పును గౌరవించకుండా, కేవలం ఆరోపణలు చేయడం సరికాదని ఆయన హితవు పలికారు.

ఈ ఎన్నికల్లో జనసేన పార్టీకి లభించిన బలమైన మద్దతు ఎంతో విలువైనదని పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. పలు మున్సిపాలిటీల్లో చైర్మన్, మేయర్ అభ్యర్థులుగా పోటీ చేసిన జనసేన నాయకులు గెలుపొందడం, అనేక చోట్ల భారీ ఆధిక్యాలు కనబరచడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. పట్టణ, నగర ప్రాంతాల ప్రజలు జనసేనపై ఉంచిన నమ్మకాన్ని ఎప్పటికీ వమ్ము చేయబోమని, వారి ఆదరణకు అనుగుణంగా పనిచేస్తామని హామీ ఇచ్చారు. కూటమిలోని జనసేన, టీడీపీ, బీజేపీలకు అండగా నిలిచిన ఓటర్లకు, గెలుపొందిన అభ్యర్థులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చారిత్రాత్మక విజయం కోసం అహర్నిశలు శ్రమించిన మూడు పార్టీల నాయకులు, కార్యకర్తల కృషిని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంపూర్ణ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు అపారమైన పాలనానుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్తామని పవన్ కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో సాధించిన ఈ ఘన విజయం తమలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని, త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లోనూ ఇదే ఫలితాలను పునరావృతం చేస్తామనే పూర్తి విశ్వాసం ఉందని ఆయన పేర్కొన్నారు.

ఆర్టీజీఎస్, టెక్నాలజీతో తుపానుల గండం గట్టెక్కాం

ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలోని ఆర్టీజీఎస్ (రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ) కేంద్రం నుంచి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తుఫాన్ సహాయక చర్యల్లో ప్రభుత్వ యంత్రాంగం స్పందించిన తీరును ఆయన వివరించారు.



తుపాను సహాయక చర్యల్లో భాగంగా రెస్పూ, రిలీఫ్, పునరావాసం అనే మూడు కీలక అంశాలపై ప్రధానంగా దృష్టి సారించామని ఆయన తెలిపారు. "ఈ రెండు తుపానుల గమనాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, గాలుల వేగాన్ని విశ్లేషించుకుంటూ ఆర్టీజీఎస్ ద్వారా క్షేత్రస్థాయి అధికారులకు పక్కా సమాచారం అందించగలిగాం. 'అవేర్' (ఖూబొూ=ఱు) వేదిక ద్వారా విశ్లేషించుకుని, డేటా ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నాం. గాలుల వేగం, వర్షపాతం, వరద నిర్వహణ వంటి అంశాలను 90 శాతం కచ్చితత్వంతో అంచనా వేశాం. ఈ అంచనాలను క్షేత్రస్థాయి వాస్తవాలతో పోల్చి చూసినప్పుడు మా విశ్లేషణ నిజమని తేలింది" అని చంద్రబాబు పేర్కొన్నారు.

ఈ ముందస్తు అంచనాల వల్లే ముంపు గ్రామాలను ముందుగానే గుర్తించి, ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సిబ్బందిని, అవసరమైన పరికరాలను మోహరించగలిగామని ఆయన చెప్పారు. అధికార యంత్రాంగాన్ని ఉన్నతస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు కదిలించి, పూర్తి సమన్వయంతో పనిచేయడం వల్లే వీలైనంత త్వరగా సాధారణ పరిస్థితులు తీసుకురాగలిగామని అన్నారు.

విద్యుత్ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని, రాష్ట్రవ్యాప్తంగా 31 వేల విద్యుత్ స్తంభాలు నేలకూలాయని, 4095 గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని సీఎం తెలిపారు. 548 సబ్ స్టేషన్ల నుంచి సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. "సాధారణంగా ఇంతటి నష్టాన్ని పూడ్చడానికి కనీసం 20 రోజులు పడుతుంది. కానీ పక్కా ప్రణాళికతో కేవలం 4 నుంచి 5 రోజుల్లోనే విద్యుత్ వ్యవస్థను గాడిలో పెట్టగలిగాం" అని చంద్రబాబు వివరించారు.

విద్యుత్ శాఖ ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బంది వరకు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉండి పనిచేశారని సీఎం ప్రశంసించారు. కుండపోత వర్షంలోనూ విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టారని, కూలిన చెట్లను తొలగిస్తూనే స్తంభాలు వేశారని గుర్తుచేశారు. ఆక్వా చెరువుల్లో పడిపోయిన స్తంభాలను సైతం తిరిగి నిలబెట్టారని, ఈ ప్రక్రియ కోసం పెద్ద ఎత్తున డ్రిల్లింగ్ మిషన్లను వినియోగించామని వివరించారు. ఈ సహాయక చర్యల్లో విద్యుత్ సిబ్బంది ప్రాణాలకు తెగించి పనిచేశారని చంద్రబాబు అభినందించారు.

మొత్తం మీద, ముందస్తు అంచనాలు, టెక్నాలజీ వినియోగం, అధికార యంత్రాంగం సమన్వయం, సిబ్బంది అంకితభావంతో పనిచేయడం వల్లే తుపానుల ప్రభావాన్ని వీలైనంత త్వరగా అధిగమించి, సాధారణ పరిస్థితులు నెలకొల్పగలిగామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

ట్రంప్‌కు అగ్నిపరీక్ష..

అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకారం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు.

ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ (జుఖతీశ్రీఎ ఎశీఅఅస్త్ర) లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ఈ ఎన్నికలపై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియజేస్తోంది.

అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయిన నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతినిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలోనైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధానపరమైన నిర్ణయాలకు, చట్టాల ఆమోదానికి అడ్డంకులు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపాదించే ప్రతి బిల్లును తన వీటో అధికారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టెక్సాస్, మిచిగాన్, ఐయోవా వంటి కీలక రాష్ట్రాల్లో సెనెట్ స్థానాలకు తీవ్రమైన పోటీ నెలకొంది.

పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. భారత కాలమానం ప్రకారం బుధవారం (నవంబరు 4) తెల్లవారుజాము 5.30 గంటల నుంచి ప్రాథమిక ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, భారీ సంఖ్యలో ఉన్న మెయిల్-ఇన్ బ్యాలెట్ల లెక్కింపు కారణంగా తుది ఫలితాలపై పూర్తి స్పష్టత రావడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.



మురుగు తుపాను ఎఫెక్ట్...

(మొదటి పేజీ తరువాయి)

చిలకలూరిపేట పట్టణంలో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. జాతీయ రహదారిని వరద ముంచెత్తడంతో పాటు, పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. అయితే, అధికారులు ముందుజాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు, విజయవాడ నగరాన్ని కూడా వర్షం ముంచెత్తింది. గత 10 గంటలుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో నగరంలోని అనేక కాలనీలు, బస్తీలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులపై నీరు నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. గత అనుభవాల నేపథ్యంలో, బుడమేరు వాగుకు మళ్లీ వరద పోటెత్తుతుందేమోనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికార యంత్రాంగం సహాయక చర్యలపై దృష్టి సారించింది.

హైదరాబాద్‌లో భారీ ఫేక్ కరెన్సీ రాకెట్..

(మొదటి పేజీ తరువాయి)

ప్రింటర్లు, ల్యాప్‌టాప్, ఇతర సామగ్రిని కూడా సీజ్ చేసినట్లు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, నవంబర్ 1వ తేదీన జాతీయ రహదారి-65పై రామోజీ ఫిల్మ్ సిటీ సమీపంలో ఒక కారులో నకిలీ నోట్లను విజయవాడకు తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు, షాద్‌నగర్ స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఖూఔ) సంయుక్తంగా వాహనాన్ని అడ్డగించి తనిఖీ చేశారు. కారులో ఉన్న ఎం. కరుణాకర్, సిహెచ్. మాణిక్య రెడ్డి, సిహెచ్. రత్నాకర్ రెడ్డి, కె. అజయ్ కుమార్‌లను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.8 లక్షల నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారించగా, కుంట్లూర్‌లోని ఓ అద్దె ఇంట్లో నకిలీ కరెన్సీ ప్రింటింగ్ యూనిట్‌ను నడుపుతున్నట్లు అంగీకరించారు. దీంతో పోలీసులు వెంటనే ఆ ఇంటిపై దాడి చేసి, భారీ మొత్తంలో నకిలీ నోట్ల కట్టలు, ప్రింటర్లు, ల్యాప్‌టాప్, కరెన్సీ కటింగ్ మెషీన్‌లను సీజ్ చేశారు.



నిందితుల మోసం ఇలా.. ఈ ముఠా కేవలం నకిలీ నోట్లను ముద్రించడమే కాకుండా, వినూత్న పద్ధతిలో దోపిడీలకు పాల్పడేదని పోలీసులు తెలిపారు. తక్కువ ధరకు నకిలీ కరెన్సీ ఇస్తామని, అసలు డబ్బు ఇస్తే మూడు, నాలుగు రెట్లు నకిలీ నోట్లు ఇస్తామని ఆశ చూపి కస్టమర్లను ఆకర్షించేవారు. వారు అసలు డబ్బుతో వచ్చినప్పుడు, ముఠాలోని ఇతర సభ్యులు నకిలీ పోలీస్ ఐడీ కార్డులు, వాకీ-టాకీలు, డమ్మీ పిస్టల్‌తో పోలీసుల వేషంలో అక్కడికి వచ్చేవారు. నకిలీ నోట్ల దందా చేస్తున్నారంటూ కస్టమర్లను బెదిరించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించేవారు. దీంతో భయపడిన బాధితులు తమ వెంట తెచ్చుకున్న అసలు డబ్బును అక్కడే వదిలి పారిపోయేవారు. ఈ విధంగా ఇద్దరు కస్టమర్ల నుంచి రూ.2 లక్షలు, రూ.3 లక్షలు దోచుకున్నట్లు విచారణలో తేలింది. ప్రధాన నిందితుడు కరుణాకర్, యూట్యూబ్ వీడియోలు చూసి అసలు రూ.500 నోటును స్కాన్ చేసి, ఫోటోషాప్‌లో ఎడిట్ చేసి నకిలీ నోట్లను ఎలా ప్రింట్ చేయాలో నేర్చుకున్నట్లు పోలీసులు గుర్తించారు. అరెస్ట్ చేసిన నలుగురు నిందితులను కోర్టులో హాజరుపరచగా, వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించారు. ఈ కేసులో పరారీలో ఉన్న జెల్లి వెంకటేష్, కుంజ బాలరాజు, కంపసాటి శ్రీనివాస్ అనే మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ రాకెట్ వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఏసీబీ వలలో మెప్మా ఏడీ..

(మొదటి పేజీ తరువాయి)

ఏసీబీ డీసీపీ ఆనంద్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం, ఉప్పల్ హైకోర్టు కాలనీలో 334 గజాల స్థలంలో నిర్మించిన +o3 భవనం విలువ సుమారు రూ. 2 కోట్లు ఉంటుందని అంచనా. దీంతో పాటు ఉప్పల్‌లోనే రెండు ఫ్లాట్లు, ఒక వాణిజ్య దుకాణం, హబ్సిగూడ, పెద్ద అంబర్‌పేట్, మేడిపల్లి, సూర్యాపేట, నల్గొండ జిల్లాల్లో మొత్తం 12 ఓపెన్ ప్లాట్లు ఉన్నట్లు పత్రాలను గుర్తించారు. సోదాల్లో సుమారు 1.8 కిలోల బంగారం (1,792 గ్రాములు), 3 కిలోల వెండి ఆభరణాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు రూ. 73 లక్షల విలువైన టయోటా ఫార్చ్యూనర్, మరో కారు, మూడు ద్విచక్ర వాహనాలను గుర్తించారు. వివిధ బ్యాంకు ఖాతాల్లో రూ. 32.30 లక్షల నగదు నిల్వలు, రూ. 29 లక్షల విలువైన గృహోపకరణాలు, రూ. 7 లక్షల విలువైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు ఉన్నట్లు తేలింది. ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఈ ఆస్తుల విలువ రూ. 4.75 కోట్లుగా లెక్కగట్టామని, బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ ఇంకా చాలా ఎక్కువగా ఉంటుందని ఏసీబీ అధికారులు భావిస్తున్నారు. యాదగిరి రావు కుమారుడికి సంబంధం ఉన్నట్లు భావిస్తున్న రబ్బర్ ఫ్యాక్టరీ, ట్రాన్స్‌మిషన్ పరిశ్రమల్లోని పెట్టుబడులపై కూడా అధికారులు ఆరా తీస్తున్నారు. అవినీతి నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన అధికారులు, యాదగిరి రావును ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ఈ కేసులో విచారణ కొనసాగుతోంది.

కుప్పంలో టీడీపీ క్లీన్ స్వీప్.. వైసీపీకి సున్నా

మొత్తం 32 వార్డులను కైవసం చేసుకున్న టీడీపీ అభ్యర్థులు

వైసీపీకి ఘోర పరాభవం

ఫలితాలతో సంబరాల్లో మునిగిన టీడీపీ కార్యకర్తలు

ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి విజయాల బాటలో పయనిస్తోంది. ముఖ్యంగా, చిత్తూరు జిల్లా కుప్పం మున్సిపాలిటీలో టీడీపీ అభ్యర్థులు అఖండ విజయం సాధించారు. మున్సిపాలిటీ పరిధిలోని మొత్తం 32 వార్డులను కైవసం చేసుకుని క్లీన్ స్వీప్ చేశారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి ఒక్క సీటు కూడా దక్కలేదు. కనీసం ఖాతా కూడా తెరవకపోవడంతో ఆ పార్టీకి కుప్పంలో తీవ్ర నిరాశ ఎదురైంది. కుప్పం ఫలితం టీడీపీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. కుప్పంలో టీడీపీ సాధించిన ఈ ఘన విజయంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాల్లో మునిగిపోయారు. ఫలితాలు వెలువడిన వెంటనే పలుచోట్ల బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.



ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పోలింగ్ రోజైన నవంబర్ 5న వేతనంతో కూడిన సెలవు.

● నోటిపై చేయబడిన ప్రాంతాల్లోని దుకాణాలు, సంస్థల ఉద్యోగులు, కార్మికులకు సెలవు వర్తింపు. ● ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అనుమతించాలి. ● జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లాలో ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో, ఎన్నికల కోసం నోటిపై చేయబడిన ప్రాంతాల్లోని దుకాణాలు, సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులకు వేతనంతో కూడిన సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు సంస్థల చట్టం, 1988 నిబంధనల మేరకు ఈ సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు. సంబంధిత దుకాణాలు, సంస్థల యజమానులు ఉద్యోగులు, కార్మికులకు నవంబర్ 5న తప్పనిసరిగా సెలవు కల్పించడంతో పాటు, ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అనుమతించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో సూచించారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి అభ్యర్థులను గెలిపించండి

మహానంది, పల్లె వెలుగు ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్ఆర్సిపి అభ్యర్థులను గెలిపించండి అని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కోరారు. మంగళవారం మహానంది



మండలం గాజులపల్లె, సీతారామపురం, తిమ్మాపురం గ్రామాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులతో కలిసి ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యేను గాజులపల్లె వైఎస్ఆర్సిపి నేత కొండా మధుసూదన్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. శిల్పా చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం హయాంలో పేద ప్రజలకు అన్ని రకాలుగా అన్యాయం జరిగిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటి పోయాయని, దీనివల్ల పేద ప్రజలు అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.పేద ప్రజలను ఆదుకుంటానని కల్లబొల్లి కబుర్లు చెప్పిన చంద్రబాబు నాయుడు.. అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారన్నారు.కూటమి పాలనలో పరిపాలన భ్రష్టుపడిపోయిందని విమర్శించారు. గాజులపల్లెలో వైసీపీ ఎంపీటీసీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని,ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటారని కోరారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కొండా మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు కోమ్మా మహేశ్వర్ రెడ్డి, గజ్జ పెద్ద పకీరయ్య, వడూరి రామకృష్ణుడు, భూమా సుబ్బరామయ్య,ఎంపీటీసీ, జడ్పిటిసి అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

స్థానికఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికల పైపోలింగ్ సిబ్బందికి

దొర్నిపాడు నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్ ఈనెల 5వ తేదీన జరగబోయే స్థానిక ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలపై పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్నిఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం రెండవ దశ శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనర్లు రామానందకిషోర్ ,రామకృష్ణయ్య , శివప్రసాద్ ల ఆధ్వర్యంలో శిక్షణకార్యక్రమాన్నినిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల విధులు బాధ్యతలు గురించి, బ్యాలెట్ బాక్స్ఎలాఉపయోగించాలి , ఎన్నికలకు సంబంధించిన కవర్స్, ఫామ్స్ అన్నింటిని క్షుణ్ణంగా వివరించడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు చంద్రమౌళి , శివ ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధిని వివరిద్దాం

ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 3, పల్లె వెలుగు కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి పనులను స్థానిక సంస్థల ఎన్నికలలో వివరిద్దామని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ మండలానికి చెందిన టీడీపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ అలాగే సర్పంచ్ ఎన్నికల పట్ల నాయకులకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. అలాగే కార్యకర్తలు అందరూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగేలా చూడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో జోరు పెంచిన తులసి రెడ్డి

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 3: ఆశీర్వదించాలని తులసి రెడ్డి అభ్యర్థిస్తున్నారు. **పాదుపు మహిళలతో భేటీ**





ఎన్నికల ప్రచార పర్వానికి బుధ వారం తెరపడనున్నడంతో బండి ఆత్మకూరు మండలం నుండి తెలుగుదేశం పార్టీ తరఫున జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డి ఎన్నికల ప్రచార జోరును పెంచారు. బండి ఆత్మకూరులో ఉదయం నుండి తులసి రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులతో పాటు జనసేన నాయకులు అందరూ కలిసి తులసి రెడ్డి ప్రచార కార్యక్రమానికి అండగా నిలుస్తూ ప్రచార పర్వంలో పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి ప్రజలు తనను బండి ఆత్మకూరు వన్ నుండి ఎంపీటీసీ అభ్యర్థి స్థానానికి పోటీ చేస్తున్న బైరెడ్డి లక్ష్మిరెడ్డి తో కలిసి ప్రచారం చేశారు. గ్రామంలోని సంత మార్కెట్, పెద్ద దేవాలయం, మఠంపేట, ప్రాంతాలలో పర్యటించి, ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేశారు. తులసి రెడ్డి ప్రచారంలో అన్ని వర్గాలకు చెందిన ప్రజలు సాదరంగా ఆహ్వానిస్తూ ఉండటంతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూనిట్ జాకీర్ ఖాన్, మాజీ సర్పంచ్ నందయ్య, జనసేన నాయకుడు సురేష్, బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, మండల మాజీ కన్వీనర్ నందిపాటి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామంలోని పొదుపు సంఘాల మహిళలతో జడ్పిటిసి అభ్యర్థి తులసి రెడ్డి భేటీ అయ్యారు. ప్రభుత్వం మహిళల కోసం చేస్తున్న అభివృద్ధి పనులను గురించి వారికి వివరించారు. రాబోవు రోజుల్లో కూటమి ప్రభుత్వం మహిళా రంగానికి పెద్ద పీట వేసే పరిస్థితులు వస్తాయని వారికి చెప్పారు. తనను జడ్పిటిసి అభ్యర్థిగా మహిళలందరూ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారం, అండదండలతో బండి ఆత్మకూరు మండలాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తానని మహిళలకు తులసి రెడ్డి వివరించారు.

పంటల నష్టాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన కేంద్ర బృందం.

-ఆత్మకూరు అటవీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ను కేంద్ర బృందం తో కలిసి సందర్శించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఖరీఫ్ -- 2026 సీజన్లో నెలకొన్న కరువు పరిస్థితులు, పంట నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్న కేంద్ర అంతర్ మంత్రిత్వ శాఖల బృందం మంగళవారం నందికొట్కూరు, జూపాడుబంగ్లా, పాములపాడు మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించింది. కరువు ప్రభావంతో నష్టపోయిన మొక్కజొన్న, కంది పంట, పత్తి, ఉల్లిపాయ పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కేంద్ర బృందం ముఖాముఖి మాట్లాడి పంటల సాగు, వర్షాభావ పరిస్థితులు, పంట దిగుబడిపై కరువు ప్రభావం తదితర వివరాలను అడిగి తెలుసుకుంది. తదుపరి జూపాడుబంగ్లా మండలంలోని మండ్లెం, తర్తూరు గ్రామాలను సందర్శించి మొక్కజొన్న, కందులు, ఉల్లి, పత్తి పంటలపై కరువు ప్రభావాన్ని పరిశీలించింది. పంటలు ఎండిపోయి రైతులు ఎదుర్కొంటున్న నష్టాలను రైతుల నుంచి తెలుసుకుంది. అనంతరం పాములపాడు మండలంలోని కృష్ణారావుపేట, రుద్రవరం గ్రామాల్లో పర్యటించి కరువు కారణంగా దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించింది. ఎర్రగూడూరు గ్రామంలో ఎండిపోయిన సోయాబీన్ పంట పొలాలను సందర్శించి రైతులతో ముఖాముఖి అనంతరం పాములపాడు మండలం ఎర్రగుడూరు గ్రామం వద్ద ఎన్ఆర్ఎంసీ కాలువను పరిశీలించిన అనంతరం పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయానికి నీటులభ్యత సాగునీటి సరఫరా పరిస్థితిలు కాలువ ద్వారా ఆయకట్టు ప్రాంతాలకు అందుతున్న నీటి వివరాలను కేంద్ర బృందం పరిశీలించింది. సమంత అధికారుల నుండి కాలువ నీటి సరఫరా సాగునీటి వినియోగం రైతులకు ఎదురవుతున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల నుంచి గురించి విపులంగా అడిగి తెలుసుకున్నారు. ఈ క్షేత్రస్థాయి పర్యటనలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పంట నష్టాల తీవ్రత, వర్షాభావ పరిస్థితుల ప్రభావం తదితర అంశాలను కేంద్ర బృందం పరిశీలించి వివరాలు సేకరించింది.

ఖరీఫ్ 2026 కరువు పరిస్థితుల పరిశీలనలో భాగంగా ఆత్మకూరు చేరుకున్న బృందం, అటవీ అతిథి గృహంలో వ్యవసాయం, ఉద్యాన శాఖ, త్రాగునీటి ఎద్దడి, ఎండిపోయిన బోరు బావులు, నీటి వనరుల పరిస్థితి, వి బి--జి ఆర్ ఏ ఎం, పశుపోషణ శాఖలకు సంబంధించిన ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ను జిల్లా కలెక్టర్ కేంద్ర బృందంతో కలిసి సందర్శించారు. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులు వర్షాభావం కారణంగా పంటలకు జరిగిన నష్టం వివిధ ప్రాంతాలలో పంటల పరిస్థితులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలను సంబంధించిన ఫోటోలను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు. కరువు ప్రభావం వలన పంట నష్టాలు వివరాలు రైతులకు అందిస్తున్న సహాయ చర్యలపై సంబంధిత శాఖ అధికారులు జిల్లా కలెక్టర్, కేంద్ర బృందానికి విపులంగా తెలియజేశారు. అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన బోర్డులో ఫోటోలు, పత్రికా కథనాలు వార్త క్లిప్పింగ్ లను కేంద్ర బృందం పరిశీలించింది. జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను విపులంగా సేకరించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు.

నీటిని పొదుపుగా వాడాలి నీటిసంరక్షణకి పాటుపడాలి.

రుద్రవరం. నవంబర్ 03పల్లె వెలుగు నీటిని అధికారి ఎస్ మురుజావలి ఆధ్వర్యంలో రేంజ్



పొదుపుగా వాడుతూ నీటి సంరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఫారెస్ట్ అధికారులు అన్నారు. మంగళవారం నంద్యాల డిడిపిటి సి. చైతన్య కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు రుద్రవరం సబ్ డి ఎఫ్ శ్రీనివాస రెడ్డి పర్యవేక్షణలలో రుద్రవరం అటవీ రేంజ్ పరిధిలోని అహోబిలం సెక్షన్ లో భార్గవ నరసింహస్వామి దేవాలయం దగ్గర కోనేరు లో రేంజ్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు కలిసి బ్రిక్స్ లైఫ్ ప్లేల్ ఎనర్వెంట్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అహోబిలం సెక్షన్ లోని భార్గవ నరసింహ స్వామి దేవస్థానం దగ్గర ఉన్న కోనేరును యాత్రికులతో కలిసి శుభ్రపరిచి అందులోని వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ అధికారులు మాట్లాడుతూ మన జీవన విధానంలో ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయరాదని, పొదుపుగా వినియోగించాలని, పరిసరాలలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకొని వర్షపు నీటిని సంరక్షించుకోవాలని మరియు విద్యుత్ ను పొదుపుగా వాడాలని,ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని , ఒకసారి మాత్రమే ఉపయోగించే ప్లాస్టిక్ ను తగ్గించి తిరిగి ఉపయోగించగలిగే క్లాత్ టి బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్, ఈ-వ్యర్థాలను తగ్గించి ప్రతి ఒక్కరూ జీవితంలో చిన్న చిన్న మార్పులను అలవాటు చేసుకోవడం వలన ప్రకృతిని మరియు వ్యక్తిగత జీవనాన్ని ఎంతో ఉన్నతంగా తీర్చిదిద్దుకోగలమని తెలిపినారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ అన్వర్ హుస్సేన్ సెక్షన్ ఆఫీసర్లు పి.మాబుఖాన్, టి రామకృష్ణ, జి శ్రీనివాసులు, విజేమ్స్ పాల్ బీట్ ఆఫీసర్లు నాగ ఉసేనయ్య ,సురేంద్ర గౌడ్ , నరసింహారెడ్డి, బి ఈ నగేష్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.



ప్రజలను ఇబ్బంది పెట్టారో ఖబర్దార్!



ఎమ్మెల్యే బుడ్డా హెచ్చరిక

బండి ఆత్మకూరు పల్లె వెలుగు అక్టోబర్ 3: గ్రామాలలో ప్రజలను ఇబ్బంది పెట్టాలని చూస్తే! ఊరుకోను! ఖబర్దార్! అంటూ శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న లింగాపురం గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్యే బుడ్డా పాల్గొని ప్రసంగించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామాలలో వైసిపి నాయకులు చిచ్చులు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని, అటువంటివారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోను అని హెచ్చరించారు. రాబోవు రోజుల్లో వైసిపి అధికారంలోకి వస్తుందని నాయకులు కలలు కంటున్నారని, ఎట్టి పరిస్థితులలోనూ మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నొక్కి చెప్పారు. ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని పునర్నిర్మానం చేసేందుకు 76 ఏళ్ల వయసు ఉన్నప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమం కొరకు ఎంతో కష్టపడుతున్నారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోడీ సహకారంతో రెండున్నర సంవత్సరాల కాలంలో గ్రామాలలో ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో రెండున్నర సంవత్సరాలు కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ప్రజల అండ దండలతో గ్రామాలలో మరిన్ని అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని బుడ్డా పేర్కొన్నారు. గ్రామాలలో ప్రశాంతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరిక మేరకు, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగినప్పుడు, వైసీపీ నాయకులు ఎన్నో దౌర్జన్యాలు చేశారని, తమ పార్టీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి వెళ్తే వాటిని చించి వేసిన సంఘటనలను గుర్తు చేశారు. వారిలా దౌర్జన్యం చేసే సంస్కృతి తెలుగుదేశం పార్టీలో లేదని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో రాజకీయ పక్షపాతం లేకుండా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలను అందిస్తున్నామని బుడ్డా పేర్కొన్నారు. ఐదేళ్ల వైసిపి పరిపాలనలో ప్రజలకు ఏమి చేశారో , సమాధానం చెప్పాలని బుడ్డా ప్రశ్నించారు. గ్రామాలలో ప్రజలకు ఎన్నో విధాలుగా మంచి పనులు చేస్తున్నప్పటికీ, వైసిపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఫ్యాక్షనిజం, నక్సలిజం లాంటి ఎన్నో సంఘటనలను చూడడం జరిగిందని అన్నారు. వైసీపీ నాయకులు దౌర్జన్యాలు చేస్తున్నప్పటికీ మౌనంగా ఉన్నానని, గ్రామాలు ప్రశాంతంగా ఉండాలన్న కారణంతోనే ఓపిక వహిస్తున్నానని బుడ్డా అన్నారు. తాను అధికారంలో ఉన్న లేకపోయినా రైతు సంక్షేమం కొరకు కృషి చేశానని చెప్పారు. 2018లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడినప్పుడు, బండి ఆత్మకూర్ మండల సర్వ సభ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే దగ్గరకు రైతులు వెళ్లి అడిగితే, పంటలు వేసుకొండి అని చెప్పిన తర్వాత రెండు నెలల వరకు ఎమ్మెల్యే చక్రపాణి రెడ్డి పత్తా లేకుండా పోయారన్న విషయాన్ని గుర్తు చేశారు. తర్వాత వైసీపీ పార్టీకి చెందిన చాలామంది నాయకులే తన వద్దకు వచ్చి నీళ్లు కావాలని ప్రాధేయపడిన సంగతిని కూడా గుర్తు చేశారు. ఈ విషయంపై అధికారులతో గట్టిగా మాట్లాడి రైతులకు నీళ్లు ఇప్పించడం జరిగిందని బుడ్డా పేర్కొన్నారు. ప్రస్తుతం ఎల్లినో ప్రభావం కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ, కాస్త కూర్చో వర్షాలు పడిన కారణంగా శ్రీశైలం రిజర్వాయర్ నుండి వెలుగోడు రిజర్వాయర్ ద్వారా నీళ్లు ఇప్పించి రైతులకు మేలు చేయడం జరిగిందని అన్నారు.

అభివృద్ధికి లింగాపురం గ్రామమే సాక్ష్యం

అభివృద్ధి పనులు జరిగాయని చెప్పేందుకు లింగాపురం గ్రామమే సాక్ష్యం అని ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. కోటి 30 లక్షల రూపాయలతో గ్రామంలో సిమెంటు రోడ్లు నిర్మించడం జరిగిందని అన్నారు. మరో 40 లక్షల రూపాయలను మంచినీటి పనులకు కేటాయించడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు మీకు కనపడలేదా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. మా ప్రభుత్వ హయాంలో అన్ని సంక్షేమ పథకాలలోనూ వైసీపీ నాయకులు లబ్ధి పొందుతున్నారని అన్నారు. మా ప్రభుత్వ హయాంలోనే తెలుగు తెలుగు గంగ కాలువ ద్వారా మీరు పంటలు పండించుకోలేదా అంటూ వైసీపీ నాయకులను ప్రశ్నించారు. ఒకవైపు ప్రభుత్వం నుండి పథకాలు పొందుతూనే మాపై విమర్శలు చేసేందుకు మీకు సిగ్గుండాలి అంటూ అసహనం వ్యక్తం చేశారు. మీకు అంత రోషం ఉంటే, మేము వేసిన సిమెంటు రోడ్లలో తిరగవద్దు, ప్రభుత్వ పథకాలు తీసుకోవద్దు, ఉచిత బస్సులలో మీ మహిళలు ప్రయాణం చేయవద్దు, పెన్షన్లు తీసుకోవద్దు అంటూ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు మంచి జరగాలని, రైతులు బాగుండాలన్న ఉద్దేశంతో మౌనంగా ఉన్నానని, దీనిని అలుసుగా తీసుకోవద్దని వైసీపీ నాయకులను హెచ్చరించారు. అధికారంలో ఉన్నా లేకపోయినా, బుడ్డా ఎవరికీ భయపడడని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో జరిగిన మంచి పనులను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలలో మండల జడ్పిటిసి సభ్యుడుగా పోటీ చేస్తున్న తాతిరెడ్డి తులసి రెడ్డిని, ఎంపీటీసీ సభ్యురాలుగా పోటీ చేస్తున్న షేక్ వహిదాను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని బుడ్డా విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జడ్పిటిసి అభ్యర్థి తాతిరెడ్డి తులసిరెడ్డి, జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కంచర్ల సురేష్ రెడ్డి, యువ నాయకుడు మనీష్ రెడ్డి, బాబు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

బనగానపల్లె , నవంబర్ 3, పల్లెవెలుగు మత్తు అధ్యక్షుడు శ్రీ జే ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి మత్తుకు బానిసైతే నీ జీవితం చిత్తవుతుందన్నారు.



పదార్థాలకు యువత దూరంగా ఉండాలని శ్రీ జే కే ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానందచారి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ సాయి సిద్ధార్థ జూనియర్ కళాశాలలో శ్రీ జెకేఆర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేకంగా పోస్టర్లను, కరపత్రాలను విడుదల చేశారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బ్రహ్మానంద ఆచారి మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, ధూమపానం, మద్యపానం వల్ల రోగాల బారిన పడతారని తెలిపారు. మనం డబ్బులు ఇచ్చి రోగాలు కొనితెచ్చుకుంటున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా 50 లక్షల మంది మత్తు పదార్థాల వాడకం వల్ల చనిపోయారని తెలిపారు. సిగరెట్ తాగడం వల్ల క్యాన్సర్ వ్యాధి వస్తుందన్నారు. మత్తు పదార్థాల వల్ల మన జీవితం నాశనం కావడమే కాకుండా మన ఆస్తుల అమ్ముకోవడం, ఆత్మహత్యలు కూడా చేసుకోవడం బాధాకరమన్నారు. వీటిని నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కుటుంబ సభ్యులకే కాకుండా పదిమందికి మత్తు పదార్థాలు వాడటం వల్ల కలిగే నష్టాలను వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్, కరస్పాండెంట్ ఎం మని రామిరెడ్డి, డైరెక్టర్ వెంకటసుబ్బయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి సంరక్షణ సుస్థిర భవిష్యత్తుకు పునాది

బనగానపల్లె, నవంబర్ 3, పల్లెవెలుగు నీటి సంరక్షణ సుస్థిర భవిష్యత్తుకు పునాది అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రమీల పేర్కొన్నారు మంగళవారం పట్టణంలోని



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాలు (బి ఎస్ ఎల్ డబ్ల్యూ – 2026) మూడవ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో నీటి సంరక్షణ, నీటి వృథా నివారణ , వర్షపు నీటి సద్వినియోగం అనే లక్ష్యాలతో అధ్యాపకులు విద్యార్థులు పలు కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాలలో ఇంకుడు గుంతలను తవ్వారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వర్షపు నీరు భూమిలో ఇంకిపోయే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీటిని భూమిలో ఇంకిపోయే ఈ విధంగా చేస్తే భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. నీటి వృధాను అరికట్టాలన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టడం, భూగర్భ జలాలు పెంచడం , నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీరు ప్రతి జీవికి అత్యంత విలువైన సహజ వనరని, దానిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. చిన్న చిన్న చర్యల ద్వారా కూడా నీటి వృథాను అరికట్టి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చని తెలిపారు. వర్షపు నీటి సంరక్షణ పద్ధతులను ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, విద్యాసంస్థల్లో , పరిసర ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ అధ్యాపకురాలు నీతమ్మ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

నీటి పొదుపుతోనే మానవాళి మనుగడ: APPCB

● బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల్లో భాగంగా కర్నూలు, నంద్యాల జిల్లాల్లో విస్తృత చైతన్య కార్యక్రమాలు ● విద్యార్థులకు పోటీలు.. విజేతలకు బహుమతుల ప్రదానం ● పరిశ్రమలు, ఆసుపత్రుల్లో సామూహిక ప్రతిజ్ఞలు.. మొక్కలు నాటే కార్యక్రమాలు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జీవకోటికి మూలాధారమైన నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ, వృథాను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (APPCB) అధికారులు పిలుపునిచ్చారు. నవంబర్ 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న 'బ్రిక్స్ సుస్థిర జీవనశైలి వారోత్సవాల' (BRICS Sustainable Lifestyle Week) లో భాగంగా మంగళవారం కర్నూలు, నంద్యాల జిల్లాల వ్యాప్తంగా "నీటిని ఆదా చేద్దాం (సేవ్ వాటర్)" అనే ప్రధాన ఇతివృత్తంతో APPCB ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాలు మరియు విద్యార్థుల పోటీలు నిర్వహించారు.

మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థుల చైతన్యం:
కర్నూలులోని మాంటిస్సోరి పాఠశాలలో విద్యార్థులకు నీటి పొదుపుపై అవగాహన కల్పించేందుకు చిత్రలేఖనం, వక్తృత్వం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై తమ సృజనాత్మకతను ప్రదర్శించారు. అనంతరం జూనియర్, సీనియర్ విభాగాల్లో 1, 2, 3 స్థానాల్లో నిలిచిన విజేతలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి. వెంకట లీలా శేషాద్రి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ సర్వీసెస్ ప్రతినిధి శివ రామకృష్ణారావు, APPCB ప్రాంతీయ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ పి.వి. కిషోర్ రెడ్డి, లయన్స్ క్లబ్ మెల్విన్ జోన్స్ కార్యదర్శి రాయపాటి శ్రీనివాస్, పాఠశాల డైరెక్టర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



విజయా డెయిరీలో ప్రతిజ్ఞ, మొక్కలు నాటే కార్యక్రమం:
కర్నూలు జిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయ సహకార సంఘం (విజయా డెయిరీ) ఆవరణలో సిబ్బందితో కలిసి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో APPCB అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ టి. రామకృష్ణ, డెయిరీ మేనేజర్ రమేష్ బాబు, జేఈ ఆరాఫిన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రీన్‌కో ప్రాజెక్టులో పారిశ్రామిక అవగాహన:
నంద్యాల జిల్లా పాణ్యం మండలం పిన్నాపురం సమీపంలోని మెస్సర్స్ గ్రీన్‌కో APPRO1 ×=జూ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థలో భారీ పారిశ్రామిక అవగాహన సదస్సు, మొక్కలు నాటే డ్రైవ్ మరియు సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. APPCB జాయింట్ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కె. రమేష్, సీనియర్ ఎన్విరాన్మెంటల్ సైంటిస్ట్ ఆర్. వీరేంద్ర కుమార్, ఈఈ పి.వి. కిషోర్ రెడ్డి తదితరులు పరిశ్రమల్లో నీటి పునర్వినియోగం, వ్యర్థ జలాల శుద్ధి, సమర్థ నిర్వహణపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో గ్రీన్‌కో ప్రతినిధులు రాకేష్ గోవింద్ నాయక్, జి. శ్రీనివాస రెడ్డి, ఎస్కే. బి. వల్లి, తాళ్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే రెండు జిల్లాల్లోని వివిధ పరిశ్రమలు, ఆసుపత్రులలో కూడా అధికారులు పర్యటించి, నీటి పొదుపు ఆచరణ పద్ధతులపై కార్మికులు, యాజమాన్యాలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమాల్లో పీసీబీ అధికారులు, పాఠశాల యాజమాన్యాలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాల్యవివాహాలతో అనారోగ్య సమస్యలు



బనగానపల్లె , నవంబర్ 3, పల్లెవెలుగు బాల్యవివాహాల వల్ల బాలికలకు తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని ఐసిడిఎస్ ఇన్‌చార్జి, సీడీపీఓ నాగ సుంకమ్మ అన్నారు .మంగళవారం పట్టణంలోని కస్తూరిబా గాంధీ పాఠశాలలో బాల్య వివాహరహిత భారత్ 100 రోజుల కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేస్తే బరువు తక్కువ పిల్లలు పుడతారన్నారు. బాలికలకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని తెలిపారు 18 సంవత్సరాలు దాటిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు బాల్యవివాహాలు చట్ట ప్రకారం నేరం అన్నారు.బాలల సంరక్షణ, వివాహ వయసు, బాల్యవివాహ నిషేధం, పోక్సో చట్టం వంటి అంశాలపై విద్యార్థినులకు వివరించారు.బాల్యవివాహాలను అరికట్టడం ద్వారా బాలికల ఆరోగ్యాన్ని, విద్యను, భవిష్యత్తును కాపాడవచ్చన్నారు. పిల్లల రక్షణ, సంరక్షణకు బాలల సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని తెలిపారు.బాల్యవివాహాలు బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి ప్రాథమిక హక్కులను నిరాకరిస్తాయని, వేగవంతమైన గర్భధారణ, గృహహింస, వేధింపుల ప్రమాదాన్ని పెంచుతాయని తెలిపారు. బాల్యవివాహ నిషేధ చట్టం–2006 ప్రకారం బాలికలకు వివాహ వయసు 18 ఏళ్లు, బాలురకు 21 ఏళ్లు అని తెలిపారు.18 ఏళ్ల లోపు బాలికతో లైంగిక సంబంధం వివాహం చేసినా పోక్సో చట్టం కింద నేరమన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ సునీత, ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీ శైలజ, పద్మావతమ్మ, రీగల్ ఆఫీసర్, సోషల్ వర్కర్లు సునంద కుమారి, ఓబులమ్మ, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ పై పోలింగ్ ఆఫీసర్ లు, అసిస్టెంట్ లకు శిక్షణ.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో



మంగళవారం ఎన్నికల విధులకు సంబంధించి ముందస్తు ఏర్పాటులో భాగంగా పి ఓ, ఏ పీ ఓ లకు శిక్షణ కార్యక్రమంనిర్వహించి నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డాక్టర్ మనోరంజన్ ప్రతాప్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా
ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ, జెడ్ పి టి సి ఎన్నికల సందర్భంగా నియమితులైన పిఓ, ఏపిఓ లు ఎన్నికల విధులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.
ఎన్నికల విధులు అత్యంత బాధ్యతయుతమైనవని ప్రతి ఒక్కరు ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలన్నారు. పోలింగ్ రోజున చేపట్టాల్సిన చర్యలు, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ, ఓటర్ల గుర్తింపు ప్రక్రియ, మాక్ పోలింగ్, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో చేపట్టాల్సిన విధులను వివరించారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎన్నికల సామాగ్రి పంపిణీ, మరియు స్వీకరణ పోలింగ్ అనంతరం సీల్ చేసే విధానాలపై పిఓలకు, ఏపీ ఓలకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాగ్యలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు, పిఓలు, ఏపీఓలు పాల్గొన్నారు.

శభాష్ కిషోర్ అన్న నీ స్టేట్మెంటు అద్భుతం భూమా అంటే నిరూపించావు



దొర్నిపాడు నవంబర్ 3 పల్లె వెలుగు న్యూస్ భూమా అంటేనే నీతి నిజాయితీ నిబద్ధత, దమ్ము ,ధైర్యం ,కలిగిన కుటుంబం, భూమా నాగిరెడ్డి లాంటి కుటుంబంలో మీరు పుట్టి నీచ లాలూచీ రాజకీయాలను సహించలేక ఇచ్చిన ఈ పత్రిక ప్రకటన మాకెంతో నచ్చింది అంటున్నారు ఆర్లగడ్డ నియోజకవర్గం ప్రజలు, నీలా అందరూ ఉంటే బాగుంటుంది అంటున్నారు ప్రజలు, మనుషులు, రాజకీయాలు డబ్బు శాశ్వతం కాదు, మాటే ముఖ్యం మాటే ప్రాణం అనడానికి నిలువెత్తు నిదర్శనం భూమా కుటుంబం, మీరు మాట్లాడిన మీమాటల్లో నిజానిజాలు,మన ఆళ్లగడ్డ రాజకీయాలను చూస్తుంటే రాజకీయాలంటే ప్రజలకు ఎందుకు ఏవగింపు వొస్తుందో అర్థంఅవుతుంది ప్రజలు కార్యకర్తలు నాయకులతో సంబంధం లేకుండా దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్లు ఇద్దరు కలిసి ఎన్నికలే లేకుండా మున్సిపాలిటీ వార్డులు చైర్మన్ పదవులు పంచుకున్నారు
ఇప్పుడు ఏజెంట్లు లేకుండా ఓటింగ్ స్లిప్స్ పంచకుండా ఎంపీటీసీజడ్పీటీసీపంచుకోవడానికి సిద్ధంఅయ్యారుఇంతోటి సంబడానికి టీవీల ముందు సవాళ్లు ప్రతిసవాళ్లు ఎందుకు పార్టీలకార్యకర్తలనుబలిపశువులు చెయ్యడం ఎందుకు ఇలాంటి లాలూచిరాజకీయాలుచెయ్యడం నాకు చేత కాదు అందుకే ఈ ఎన్నికలకు నేను దూరంగా ఉన్నాను . ఆళ్లగడ్డ వైసీపీ కార్యకర్తలు మన్నించవలసింది కోరుకుంటున్నాను,జై జగన్ జై వై,సి,పిభూమా కిషోర్ రెడ్డి వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి

పర్యావరణ హిత జీవనశైలిలో నీటిసంరక్షణకి పాటుపడాలి
-ఫారెస్ట్ రేంజ్ అధికారి మురుతుజావలి

ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 3 పల్లె వెలుగు మన జీవన విధానంలో ప్రతి ఒక్కరూ నిటిని వృధా చేయకుండా పొదుపుగా వినియోగించాలని, పరిసరాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు



చేసుకొని వర్షపు నీటిని సంరక్షించు కోవాలని పారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మురుతుజా వలి, సబ్ డిఎఫ్ఒ ఎస్ బి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంగళవారం అహోబిలం సెక్షన్ లో భార్గవ నరసింహ స్వామి దేవాలయం దగ్గర కోనేరు నందు బ్రిక్స్ లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా కోనేరును సిబ్బంది, యాత్రికులతో కలిసి శుభ్రపరిచి, వ్యర్థాలను తొలగించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్ ను పొదుపుగా వాడాలని, ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించాలని, తిరిగి ఉపయోగించగలిగే క్లాత్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వాడాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఎస్ అన్వర్ హుస్సేన్, అహోబిలం, సెక్షన్ ఆఫీసర్లు పి.మాబుఖాన్, రామకృష్ణ, శ్రీనివాసులు, జేమ్స్ పాల్, బీట్ ఆఫీసర్లు నాగ ఉసేనయ్య, సురేంద్ర గౌడ్ , నరసింహారెడ్డి, నగేష్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

ఓటు హక్కును నిర్లక్ష్యం చేయవద్దు..
ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు భాగస్వామి కావాలి!

- ఓటు మన రాజ్యాంగ హక్కు.. ప్రజల భవిష్యత్తును నిర్ణయించే శక్తి!
- ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు వేయాలి
- గుజ్జుల గౌరీశ్వర నాయుడు విజ్ఞప్తి.

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కుకు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని, రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ఈ అమూల్యమైన హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని సామాజిక కార్యకర్త గుజ్జుల గౌరీశ్వర నాయుడు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో చాలామంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోకపోవడం ఆలోచించాల్సిన విషయమన్నారు. నందికొట్కూరు పట్టణ మున్సిపాలిటీ ఎన్నికల్లో కేవలం 80.35 శాతం మాత్రమే పోలింగ్ నమోదవడం, మిగిలిన ఓటర్లు ఓటింగ్‌లో పాల్గొనకపోవడం ప్రజాస్వామ్యంపై మనందరం ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో నవంబర్ 5వ తేదీన జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా



తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, స్థానిక సమస్యల పరిష్కారం, ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాల అమలులో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఓటు వేయడం అనేది కేవలం ఎన్నికల రోజున నిర్వహించే కార్యక్రమం మాత్రమే కాదని, మన గ్రామం, మన మండలం, మన జిల్లా భవిష్యత్తును నిర్ణయించడంలో ప్రతి పౌరుడు నిర్వహించే బాధ్యత అని పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, వ్యక్తిగత అభిమానాలు, డబ్బు, ఇతర ప్రలోభాలకు అతీతంగా ఓటర్లు తమ విచక్షణతో నిర్ణయం తీసుకోవాలని, ఎలాంటి భయాందోళనలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు ప్రతి ఒక్కరూ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు. ఒక్క ఓటు విలువను తక్కువగా అంచనా వేయవద్దు. మనం ఓటు వేయకపోతే మన తరపున నిర్ణయం తీసుకునే అవకాశాన్ని మరొకరికి వదిలేసినట్లే. అందుకే ఓటును వృథా చేయకుండా, ఓటు హక్కును గౌరవించి, బాధ్యతాయుత పౌరులుగా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని, ఓటింగ్ శాతం పెరగడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల చైతన్యం మరింత బలపడుతుందని గుజ్జుల గౌరీశ్వర నాయుడు పేర్కొన్నారు.

ఆదోనిలో చారిత్రక విజయం..
వైసీపీ, టీడీపీలకు షాక్!



- 2,061 ఓట్ల భారీ మెజారిటీతో ఇండిపెండెంట్ అభ్యర్థి స్వప్న నాయకర్ విజయకేతనం. ● ప్రత్యర్థి పార్టీ నాయకులకు ఇది ఒక గుణపాఠం. ● ఈ విజయం ప్రజలకే అంకితం. ● మా యొక్క కష్టానికి ప్రజలు ఇచ్చిన తీర్పు

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని రాజకీయాల్లో సంచలనం నమోదైంది. వైఎస్సార్‌సీపీ, తెలుగుదేశం పార్టీలకు గట్టి షాక్ ఇస్తూ ఇండిపెండెంట్ చైర్మన్ అభ్యర్థి స్వప్న నాయకర్ చారిత్రక విజయాన్ని సొంతం చేసుకున్నారు. 2,061 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించి ప్రత్యర్థులకు గట్టి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా విజయం సాధించిన స్వప్న నాయకర్ మాట్లాడుతూ.. తనను ఆదరించి, అక్కున చేర్చుకుని, భారీ మెజారిటీతో గెలిపించిన ఆదోని పట్టణ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. తనపై నమ్మకం



ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్క ఓటరుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు తనకు అందించిన ఈ విజయాన్ని బాధ్యతగా భావించి, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

హాలహర్విలో వైశాలి విజయమే లక్ష్యంగా టీడీపీ ప్రచార హోరు!

- ఆలూరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం.. వేదావతి ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ● టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్.

ఆదోని (పల్లె వెలుగు): ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతోందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెమాన్ గోపాల్ పేర్కొన్నారు. హాలహర్వి మండల జడ్పీటీసీ అభ్యర్థి ఎం. వైశాలి, గూళ్యం ఎంపీటీసీ అభ్యర్థి మారెన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ, ఆలూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు హాలహర్వి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గూళ్యం గ్రామంలో నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు,



టీడీపీ నాయకులతో కలిసి వడ్డెమాన్ గోపాల్, గూళ్యం రామాంజనేయులు ఇంటింటికీ తిరుగుతూ కూటమి అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం చేశారు.


ఈ సందర్భంగా వడ్డెమాన్ గోపాల్ మాట్లాడుతూ.. రైతుల ఖాతాల్లో రూ. 7 వేల చొప్పున జమ చేసినట్లు



ఆలూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠం జ్యోతి కృషి చేస్తున్నారని తెలిపారు. హాలహర్వి మండలంలో నూతన రహదారుల నిర్మాణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం కింద తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలుతో గ్రామీణ ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధిలో కీలకమైన వేదావతి ప్రాజెక్టును పూర్తి చేయడమే తమ లక్ష్యమని, వైకుంఠం జ్యోతి నాయకత్వంలో ఈ దిశగా కృషి చేస్తామని వెల్లడించారు.హాలహర్వి మండల సమగ్ర అభివృద్ధి కోసం జడ్పీటీసీ అభ్యర్థి ఎం. వైశాలి, గూళ్యం ఎంపీటీసీ అభ్యర్థి మారెన్నకు ప్రజలు మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.
ఈ ప్రచార కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కడేమని వీరేష్, నాగరాజ్, సోమేష్, లింగమయ్య, సురేష్ తదితరులతో పాటు స్థానిక టీడీపీ నాయకులు, నాయీ బ్రాహ్మణ కుల సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కలసపాడులో జనసేన విస్తృత ప్రచారం.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు

జనసేన జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



కలసపాడు, నవంబర్ 03 (పల్లె వెలుగు):మండలంలో జనసేన పార్టీ ఎన్నికల ప్రచారం విస్తృతంగా కొనసాగుతోంది. జనసేన జడ్పీటీసీ అభ్యర్థి భవనాసి విద్యావతికి మద్దతుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి భవనాసి విద్యావతిని పరిచయం చేస్తూ, గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న జనసేన కడప పార్లమెంట్ కోర్ కమిటీ నాయకుడు శీలంశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ.. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి ప్రజా సమస్యలపై పోరాటం, సామాన్య ప్రజలకు అండగా నిలవడం, యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.రాజకీయాలు కేవలం పదవుల కోసం కాకుండా ప్రజలకు సేవ చేసే వేదికగా ఉండాలన్న పవన్ కళ్యాణ్ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని లక్ష్మయ్య వ్యాఖ్యానించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం ప్రజాప్రతినిధులు నిరంతరం అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చే హామీలతో పాటు, ఎన్నికల అనంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం కూడా ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో , శీలంశెట్టి లక్ష్మయ్య సతీమణి శీలంశెట్టి విజయలక్ష్మి (జనసేన వీర మహిళ) నవీన్, కలసపాటి సాయికుమార్, కర్నాటి వెంకటేశ్వర్లు, సత్రం నారాయణ తదితర జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల వేళ మద్యం దుకాణాలపై నిఘా

-పోరుమామిళ్లలో రెండు వైన్ షాపులు
48 గంటల పాటు మూసివేత

పోరుమామిళ్ల నవంబర్ 3 (పల్లె వెలుగు):కడప జిల్లా పోరుమామిళ్ల నవంబర్ 03ప్రజావాణి మండల పరిధిలోని ఈదలపల్లెలో జరుగుతున్న ఎంపీటీసీ ఉప ఎన్నిక (లేదా ఎన్నికల) సందర్భంగా స్థానిక యంత్రాంగం, ఎక్సైజ్ అధికారులు భద్రతను, పర్యవేక్షణను తీవ్రతరం చేశారు. ఎన్నికల నిబంధనలను పక్కాగా అమలు చేయడంలో భాగంగా మంగళవారం అధికారులు కీలక చర్యలు చేపట్టారు. ఈదలపల్లె పోలింగ్ బూత్‌కు దాదాపు రెండు కిలోమీటర్ల పరిధిలో ఉన్న రెండు ప్రముఖ వైన్ షాపులను ఎక్సైజ్ అధికారులు సీజ్ (రద్దు/మూసివేత) చేశారు.ఎన్నికల ప్రశాంత వాతావరణానికి విఘాతం కలగకుండా, ఓటర్లను మద్యం వైపు ఆకర్షించకుండా చూసేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలింగ్ కేంద్రాల పరిసరాల్లోని మద్యం దుకాణాలను మూసివేయాల్సి ఉంటుంది. ఇందులో భాగంగానే పోరుమామిళ్ల పట్టణంలోని పాత సినిమా థియేటర్ సమీపంలో ఉన్న “స్వప్న వైన్స్” మరియు గాంధీ



బొమ్మ కూడలి వద్ద ఉన్న మరొక వైన్ షాపును ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ సతీష్ కుమార్ మాట్లాడుతూ, ఈదలపల్లె ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చర్యలు తీసుకున్నట్లు స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం ఈ రెండు మద్యం దుకాణాలను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసి ఉంచాలని, ఈ సమయంలో ఎలాంటి విక్రయాలు జరిపినా చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు ముగిసే వరకు ఎక్సైజ్ సిబ్బంది నిరంతరం నిఘా కొనసాగిస్తారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది మరియు పోలీసులు పాల్గొన్నారు.

ఆదోనిలో స్వతంత్ర అభ్యర్థి స్వప్న నాయకర్ చారిత్రక విజయం!


-2,061 ఓట్ల భారీ మెజారిటీతో చైర్‌పర్సన్ పీఠం కైవసం.. 52 వార్డుల్లో విజేతల వివరాలు.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీలకు షాక్ ఇస్తూ స్వతంత్ర చైర్‌పర్సన్ అభ్యర్థి స్వప్న నాయకర్ 2,061 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో ఆదోని రాజకీయాల్లో స్వప్న నాయకర్ సరికొత్త చరిత్ర సృష్టించారు.మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 52 వార్డులకు జరిగిన పోటీలో వివిధ పార్టీల అభ్యర్థులు విజయం సాధించారు. టీడీపీ, వైసీపీ అభ్యర్థులతో పాటు బీజేపీ, సీపీఎం, సీపీఐ, స్వతంత్ర అభ్యర్థులు కూడా కౌన్సిలర్లుగా గెలుపొందారు.

ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితాలు పట్టణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరతీశాయి. ముఖ్యంగా స్వతంత్ర అభ్యర్థి స్వప్న నాయకర్ భారీ మెజారిటీతో చైర్‌పర్సన్‌గా విజయం



సాధించడం రాజకీయ వర్గాల్లో



చర్చనీయాంశంగా మారింది.

మూడు ఓట్లే.. గెలుపు మాత్రం టీడీపీదే!

● వైసీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిపై బోయ కేశమ్మ ఘన విజయం. ● ఈ విజయాన్ని వార్డు ప్రజలకు అంకితం చేస్తున్నా.. కౌన్సిలర్ బోయ కేశమ్మ.

ఆదోని (పల్లె వెలుగు): ఆదోని మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఉత్కంఠభరిత పోరు చోటుచేసుకుంది. వైఎస్సార్‌సీపీ మాజీ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి బి. కేశమ్మ (భర్త బి. చిన్న రంగన్న)పై తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బోయ కేశమ్మ కేవలం మూడు ఓట్ల స్వల్ప మెజారిటీతో విజయం సాధించారు. హోరాహోరీగా సాగిన పోరులో చివరకు బోయ కేశమ్మ విజయం సాధించడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజయం సాధించిన కౌన్సిలర్ బోయ కేశమ్మ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి ఓటు వేసి గెలిపించిన వార్డు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విజయాన్ని తన వ్యక్తిగత విజయంగా కాకుండా వార్డు ప్రజల విజయంగా భావిస్తున్నానని, తన గెలుపును వార్డు ప్రజలకే అంకితం చేస్తున్నానని పేర్కొన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. మూడు ఓట్ల స్వల్ప మెజారిటీతో సాధించిన ఈ విజయం స్థానికంగా రాజకీయ చర్చనీయాంశంగా మారింది.



ఎంపిటిసి గా గెలిపించండి గ్రామ అభివృద్ధి చేస్తాం.,,,,

ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించండి ,,,,,


నందవరం పల్లె వెలుగు నవంబర్ 3 ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం



నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి సీనియర్ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి సమక్షంలో సోమలగూడూరు గ్రామంలో వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి బోయ ఈరన్న వైసిపి నాయకులతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకొని ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సూపర్ గా మోసం చేస్తుందని కాబట్టి వైసిపి ఎంపీటీసీ అభ్యర్థి ని గా గెలిపిస్తే గ్రామాభివృద్ధి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రఘు రెడ్డి,శీలం వెంకటేష్ రెడ్డి,నరసింహుడు,ఆనంద్ సుధాకర్,ఏసురత్నం,యోబు,జాను నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయం,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 3 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లాలో ఎమ్మిగనూరులో మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 44 వార్డు కూటమి అభ్యర్థులు టిడిపి 38,



బిజెపి1, జనసేన1 కైసవం చేసుకున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థి మాచాని సునీత 24 వేల మెజార్టీతో అఖండ విజయం సాధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాచాని సునీత స్థానిక ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి ని సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్ గా గెలుపొందిన తమ భర్త మాచాని మహేష్ మరియు తమ కుమారులు పాల్గొన్నారు.

ఈడీగా లక్ష్మమ్మ 760 మెజార్టీ తో గెలుపు,,,,,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు నవంబర్ 3 ఎమ్మిగనూరు పట్టణంలో 42 వార్డు లో ఈడిగా రంగస్వామి గౌడ్ భార్య ఈడిగా లక్ష్మమ్మ 760 మెజార్టీ తో గెలపొందారు. ఈ సందర్భంగా రంగస్వామి గౌడ్ మాట్లాడుతూ నా రాజకీయ గురువు మా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి కి మరియు మా వార్డు ప్రజలందరికి రుణపడి ఉంటానని, అదేవిధంగా నా భార్య ఈడిగ లక్ష్మమ్మను 760 అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు 42 వ వార్డు ఎమ్మెల్యే బి.వి జయనాగేశ్వర్ రెడ్డి సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తాను అని తెలియజేశారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలనేపథ్యంలో.. స్థానిక సెలవులు..!

కడప బ్యూరో చీఫ్, నవంబర్ 3పల్లె వెలుగు : వైఎస్ఆర్ కడప జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ



ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో నవంబర్ 4, 5 తేదీల్లో స్థానిక సెలవులు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సవరించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 5న పోలింగ్, అవసరమైతే నవంబర్ 6న రీ-పోలింగ్, నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ఉంటుందని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు నవంబర్ 5న స్థానిక సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ నిర్వహణకు వినియోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థలు, ఇతర భవనాలకు నవంబర్ 4, 5 తేదీల్లో సెలవులు వర్తిస్తాయన్నారు. అదేవిధంగా ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, కార్యాలయాలకు నవంబర్ 5న సెలవు వర్తిస్తుందని తెలిపారు. ఎన్నికల పోలింగ్ కోసం నోటిపై చేసిన ప్రాంతాల్లో నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం-1881 ప్రకారం కూడా స్థానిక సెలవు అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఆ మేరకు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి, అన్ని శాఖల అధికారులు, రాజంపేట సబ్ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, విద్యాశాఖ, కార్మిక శాఖ సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.